GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# T MEDIA టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 298 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | గురువారం 01.05.2025 | పేజీలు : 3

## సింహాచలం ఘటన దురదృష్టకరం

### ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**టి మీడియా, ఏప్రిల్ 30, అమరావతి:**
సింహాచలం చందనోత్సవంలో గోడ కూలి 8 మంది భక్తులు మృతిచెందిన ఘటన దురదృష్టకరమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఘటనపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నానని, వర్షాల కారణంగానే గోడ కూలినట్లు సమాచారం అందిందన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించినట్లు ట్వీట్‌లో తెలిపారు.





## రాష్ట్ర అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి

# బసవన్న స్ఫూర్తితో పాలన

### సీఎం రేవంత్ రెడ్డి





**టీ మీడియా,ఏప్రిల్ 30,హైద్రాబాద్ బ్యూరో:**
తెలంగాణ సమగ్రాభివృద్ధి కోసం నూటికి నూరు శాతం శక్తి వంచన లేకుండా పనిచేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సంఘ సంస్కర్త బసవన్న స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం కార్యక్రమాలను అమలు చేస్తోందని చెప్పారు.శ్రీ మహాత్మ బసవేశ్వర 892వ జయంతి సందర్భంగా రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి గ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారులు, ప్రజాప్రతినిధులు హాజరైన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ..

సమాజంలో మార్పుల కోసం 12 వ శతాబ్దంలోనే పునాదులు వేసిన గొప్ప సంఘ సంస్కర్త బసవన్న. కుల, మత, లింగ వివక్షల వంటి సమాజ అవలక్షణాలను తొలగించాలని, సమ సమాజాన్ని నిర్మించాలని బసవన్న గారు ఎనలేని కృషి చేశారు. సమాజంలో బసవన్న గారు, జ్యోతిరావు పూలే గారు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారు, మహాత్మా గాంధీ గారిలాంటి వారు ప్రతి మనిషికి సమానమైన హక్కులు కల్పించి గౌరవంగా బతకాలని కోరుకున్నారు. ప్రతి మనిషి గౌరవంగా బతకడానికి అవసరమైన ప్రణాళికలను రచిస్తూ ప్రభుత్వాలు విధానపరమైన నిర్ణయాలు తీసుకుని ముందుకు వెళ్లాలి. ప్రజా ప్రభుత్వం ఆ కోవలోనే బాధ్యతతో ప్రజల దగ్గరికెళ్లి సమస్యలు తెలుసుకుని హామీలను అమలు చేసే ప్రయత్నం చేస్తోంది.

దేశంలోనే తొలి రాష్ట్రంగా తెలంగాణలో బీసీ కులగణన చేశాం. ఎస్సీ వర్గీకరణ పూర్తి చేశాం. వీటన్నిటినీ పకడ్బందీగా అమలు చేస్తాం. అందుకు అందరి నుంచి సంపూర్ణమైన మద్దతు ఉండాలి. నిరుపేదలకు సన్నబియ్యం, ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం, పేదవారికి ఇండ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, రూ. 500 లకే సిలిండర్ అందివ్వడంతో పాటు 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలను ఇచ్చాం. రాష్ట్రానికి 2.5 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం. హైదరాబాద్ నగరాన్ని విస్తరించడానికి అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం.బసవన్న స్ఫూర్తిగా ప్రజాస్వామిక విలువలు కాపాడాలి. ప్రజలు మెచ్చే విధంగా పరిపాలన అందించాలి. ప్రజల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలి. బసవేశ్వరుడి స్ఫూర్తితో నడుస్తున్న ఈ ప్రభుత్వం, భవిష్యత్తులోనూ అదే మార్గంలో నడుస్తుంది.

వీరశైవ లింగాయత్ ల సంక్షేమం, అభివృద్ధి కోసం వారిచ్చిన విజ్ఞాపనలను పరిశీలించి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. నేను మాట ఇచ్చానంటే నూటికి నూరు శాతం అమలు చేస్తా. రాబోయే పదేళ్ల పాటు తెలంగాణ ప్రజలకు జనరంజకమైన పరిపాలన అందిస్తాం.ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు విద్యార్థినీ విద్యార్థులే వారధులుగా ముందుండి గ్రామాల్లో ప్రజలకు చేరవేయాలి. విద్యార్థుల భవిష్యత్తు కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తా" అని ముఖ్యమంత్రి గారు చెప్పారు.



## అప్పన్న స్వామి ఆలయంలో

# అపశ్రుతి

### గోడ కూలి 7 మంది భక్తులు మృతి

**టీ మీడియా, ఏప్రిల్ 30, విశాఖ :**
ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ జిల్లా సింహాద్రి అప్పన్న స్వామి చందనోత్సవంలో అపశ్రుతి చోటుచేసుకుంది. వరాహ లక్ష్మీ నరసింహ స్వామి నిజరూపాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులపై గోడ కూలడంతో 7 మంది మరణించారు. నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుల్లో ముగ్గురు మహిళలు, నలుగురు పురుషులు ఉన్నారు.మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత సింహాచలంలో భారీ వర్షం పడింది. దీంతో సింహగిరి బస్టాండ్ నుంచి ఎగువకు వెళ్లే మార్గంలో షాపింగ్ కాంప్లెక్స్ వద్ద రూ.300 టికెట్ క్యూలైన్‌పై సిమెంట్ గోడ కూలింది. వెంటనే ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, సీపీ శంఖబ్రత బాగ్చీ ఘటనా స్థలికి చేరుకొని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. మృతదేహాలను విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు.

#### ఒకే కుటుంబానికి చెందిన నలుగురు

మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీరిలో సాఫ్ట్‌వేర్ దంపతులు పిళ్లా ఉమామహేశ్వరరావు, శైలజ, ఆమె తల్లి పైలా వెంకటరత్నం, మేనత్త గుజ్జరి మహాలక్ష్మి ఉన్నట్లు నిర్ధారించారు. మృతులు పిళ్లా ఉమామహేశ్వరరావు, శైలజ హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా పని చేస్తున్నారు. మూడు సంవత్సరాల క్రితం వీరికి వివాహమైంది. ప్రస్తుతం వీరికి వర్క్ ఫ్రమ్ హొమ్ కావడంతో ఇంటికి వచ్చారు. వీరంతా విశాఖపట్నం నగరానికి చెందిన వారు.

#### మృతి చెందిన వారు

పత్తి దుర్గాస్వామి నాయుడు (32), మాచవరం, తూర్పుగోదావరి జిల్లా,ఎడ్ల వెంకటరావు (48) అడవివరం, విశాఖపట్నం,కుమ్మపట్ల మణికంఠ (28), మాచవరం, తూర్పుగోదావరి జిల్లా,గుజ్జరి మహాలక్ష్మి (65), హెబీ కాలనీ, వెంకోజీ పాలెం, విశాఖపట్నం,పైలా వెంకటరత్నం (45), ఉమానగర్, వెంకోజీ పాలెం, విశాఖపట్నం పిళ్లా ఉమామహేశ్ (30), చంద్రంపాలెం, మధురవాడ, విశాఖపట్నం,పిళ్లా శైలజ (26) చంద్రంపాలెం, మధురవాడ, విశాఖపట్నం.

#### భారీగా తరలివచ్చిన భక్తులు

వరాహ లక్ష్మీనరసింహస్వామి భక్తులకు నిజరూపంలో దర్శనమిస్తున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఇప్పటికే భారీ ఎత్తున సింహగిరికి భక్తులు పోటెత్తారు. వేకువజామున ఒంటిగంటకు స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపారు. తర్వాత స్వామివారి దేహంపై ఉన్న గంధాన్ని వెండి బొరిగెలతో అత్యంత సున్నితంగా తీశారు. నిజరూపంలోకి వచ్చిన స్వామికి విశేష అభిషేకాలు నిర్వహించారు. వైదిక కార్యక్రమాల అనంతరం ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు, ఆయన కుటుంబ సభ్యులకు నిజరూప దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి తొలి చందనాన్ని సమర్పించారు. తర్వాత ప్రభుత్వం తరఫున రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, టీటీడీ పట్టు వస్త్రాలు సమర్పించారు. కు ప్రొటోకాల్, అంతరాలయ దర్శనాలను ఉదయం 3 గంటల నుంచి 6 గంటల వర ఏర్పాటు చేశారు.

# పదో తరగతి ఫలితాలు

### విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి

#### 92.78 శాతం ఉత్తీర్ణత



**టి మీడియా, ఏప్రిల్ 30, హైదరాబాద్ బ్యూరో :**
విడుదలైన పదో తరగతి ఫలితాల్లో 92.78 శాతం మంది విద్యార్థులు పాసయ్యారు. బాలుర కన్నా బాలికలే ఎక్కువగా ఉత్తీర్ణులయ్యారు. రాష్ట్రంలోని 4,629 పాఠశాలల్లో విద్యార్థులు అందరూ ఉత్తీర్ణులు కాగా, రెండు బడుల్లో మాత్రం ఒక్కరు కూడా పాస్ కాలేదు. గురుకులాలు 98.79 శాతం ఉత్తీర్ణతతో సత్తా చాటాయి. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ కోసం ఈ నెల 15లోగా దరఖాస్తు చేసుకోవాలని విద్యాశాఖ వెల్లడించింది. జూన్ 3 నుంచి 13 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నాయి.

#### విడుదల చేసిన సీఎం

పదో తరగతి పరీక్షల ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 92.78శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షలకు 507107 మంది హాజరు కాగా 4096374 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలుర కన్నా బాలికలు 2.94 శాతం ఎక్కువగా ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 94. 26శాతం పాస్ కాగా బాలురు 91.32శాతం ఉత్తీర్ణులయ్యారు. రాష్ట్రంలో 11,554 స్కూళ్ల విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా అందులో 4,629 పాఠశాలల్లో విద్యార్థులు అందరూ పాస్ అయ్యారు. వాటిలో 2007 ప్రైవేట్ స్కూళ్లు కాగా 1675 జిల్లా పరిషత్ పాఠశాలలు.

#### పాఠశాలల్లో ఒక్కవిద్యార్థీ పాస్‌కాలేదు

రాష్ట్రంలోని రెండు ప్రైవేట్ స్కూళ్లలో ఒక్క విద్యార్థి కూడా పాస్ కాలేదు. గురుకుల విద్యార్థులు మరోసారి సత్తా చాటారు. గురుకులాల్లో 98.79శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఎయిడెడ్, ప్రభుత్వం, జిల్లా పరిషత్ పాఠశాలల్లో రాష్ట్ర సరాసరి కన్న తక్కువ ఉత్తీర్ణత సాధించాయి. అత్యధికంగా మహబూబాబాద్ జిల్లాలో 99. 29శాతం ఉత్తీర్ణులు కాగా అతితక్కువగా వికారాబాద్ జిల్లాలో 73.97 శాతం ఉత్తీర్ణత నమోదైంది. జూన్ 3 నుంచి 13 వరకు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నాయి. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు మే 16వ తేదీలోపు ఫీజు చెల్లించాలని విద్యాశాఖ తెలిపింది. రీకౌంటింగ్, రీవెరిఫికేష్ కోసం మే 15 వరకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొంది.

#### మెమోల్లో సబ్జెక్టుల వారీగా మార్కులు

ఇప్పటి వరకు పదో తరగతిలో సబ్జెక్టుల వారీగా గ్రేడ్లతో పాటు సీజీపీఏ ఇచ్చే వారు. ఈసారి మెమోల్లో సబ్జెక్టుల వారీగా మార్కులు, గ్రేడ్లు ఇచ్చారు. మెమోలో సబ్జెక్టుల వారీగా రాత పరీక్షలు, అంతర్గత పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడ్, పాసయ్యారా? ఫెయిలా పేర్కొన్నారు. మెమోల్లో బోధనేతర అంశాల్లో గ్రేడ్లు ఇస్తారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరికులర్ అంశాలకు సంబంధించిన గ్రేడ్లను మెమోలో ఉంటాయి.




## మారని కార్మికుల బతుకులు

3లో..

సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి

## ఐస్ క్రీములు అమ్ముతున్న మాజీ ఎంపీ

3లో..

పొరసత్వం కోసం ఎదురుచూపులు

# ప్రైవేట్ స్కూల్స్‌లో ఉచిత విద్య

- అమలు కాని విద్యాహక్కు చట్టం



**టి మీడియా, ఏప్రిల్ 30, హైదరాబాద్ బ్యూరో :**
విద్యాహక్కు చట్టం-2009 ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం సీట్లను దివ్యాంగులు, నిరుపేదలకు కేటాయించి ఉచిత విద్యను అందించాలని నిబంధనలు చెబుతున్నాయి. వాటి అమలు మాత్రం మొన్నటి వరకు పేపర్లకే పరిమితమైంది. తాజాగా 2025 జూన్ నుంచి తెలంగాణ రాష్ట్రంలో విద్యాహక్కు చట్టం అమలు చేస్తామని హైకోర్టుకు ప్రభుత్వం లిఖిపూర్వకంగా తెలిపిన నేపథ్యంలో విధివిధానాల తయారీకి కసరత్తు మొదలు పెట్టింది. దీంతో పేద ప్రజల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఇన్నాళ్లూ దక్కని హక్కు ఇక తమకు చేరబోతుందనే సంతోషం నిరుపేద బలహీన వర్గాల కుటుంబాల్లో కనిపిస్తోంది.

#### -15 ఏళ్లుగా నిరీక్షణ

2009లో విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయగా, సెక్షన్ 12(1)(సీ) ప్రకారం ప్రైవేటు స్కూళ్లలో ఉచితంగా 25 శాతం మంది పేద పిల్లలను చదివించాలని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశాలు జారీచేసింది. భారత రాజ్యాంగంలోని ఉచిత నిర్బంధ విద్యలో భాగంగా ఈ చట్టాన్ని పక్కాగా కార్యాచరణలో చూపించాలి.

#### జీవో 44 ప్రకారం :

అనాథలు, ఎయిడ్స్ బాధిత చిన్నారులకు, దివ్యాంగులకు 5 శాతం, బీసీ, మైనారిటీ, ఇతర వర్గాల పిల్లలకు 6 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 4 శాతం సీట్లు అందించాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించింది. అయినా ఎక్కడా ఈ విధానం ఇప్పటివరకూ అమలవడం లేదు. పాఠశాలల యాజమాన్యాలు పిల్లల తల్లిదండ్రుల నుంచి ముక్కుపిండి మరీ వేలకు వేల ఫీజులు వసూలు చేస్తున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.

#### చట్టం అమలైతే

ఒక్క ఉమ్మడి మహబూబ్?నగర్? జిల్లాలోనే 850 వరకు ప్రైవేటు స్కూల్స్? ఉన్నాయి. వాటిలో సుమారుగా 2.37 లక్షల మంది విద్యార్థులు వేల ఫీజులు చెల్లించి చదువుతున్నారు. ఒక్కో ప్రైవేటు పాఠశాలలో తక్కువలో తక్కువ 200 నుంచి 1200 మంది విద్యార్థులు ఉంటున్నారు. అందులో నుంచి 25 శాతం సీట్లు ఉచితంగా కేటాయిస్తే ఉమ్మడి జిల్లాలో 40 వేల నుంచి 50 వేల మంది నిరుపేద విద్యార్థులకు పెద్ద ఎత్తున ప్రయోజనం చేకూరే అవకాశం ఉంటుంది. ప్రైవేటు స్కూల్స్? ఇకపై ఉచితంగా సీటు పొందిన విద్యార్థుల పూర్తి వివరాలను ఆన్‌లైన్‌లో అప్?లోడ్? చేయాల్సి ఉంటుంది.



# అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 30, బ్యూరో :**

వనపర్తి జిల్లాలో రూ. 193 కోట్ల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. బుధవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర అబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి తో కలిసి 193 కోట్ల అభివృద్ధి పనులకు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. వనపర్తి జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో 2259 చరపు గజాల్లో రూ. 8.50 కోట్లతో నిర్మించిన పి.జి విద్యార్థుల వసతి గృహాన్ని, 1002 చదరపు గజాల స్థలములో రూ. 4.00 కోట్లతో నిర్మించిన ప్రిన్సిపాల్, సిబ్బంది క్వార్టర్ భవనాలకు రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. మండల అభివృద్ధి అధికారి కార్యాలయ సముదాయంలో రూ. 5.00 లక్షలతో ఏ విధంగా ఒక ఇల్లు నిర్మించవచ్చో ఇందిరమ్మ ప్రదర్శన ఇంటిని ప్రారంభోత్సవం చేశారు. అక్కడే రేవల్లి, శ్రీరంగాపూర్, ఎదుల మండల తహసిల్దార్ కార్యాలయాల భవనాలకు శంఖుస్థాపన చేశారు. ఒక్కో కార్యాలయ భవనానికి



రూ. 32 లక్షలకు అంచనా ఖర్చు చేయనున్నారు. అదేవిధంగా ఎంపీలాడ్ నిధులు రూ. 1.20 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహ భవనానికి శంఖుస్థాపన చేశారు. కే.డి.ఆర్. పాలిటెక్నిక్ కళాశాల వెనుక భాగంలో ఉన్న పాత భావాన్ని రూ. 69 లక్షల ఖర్చుతో పునర్వ్యవస్థీకరణ చేసిన కళాశాల విద్యార్థుల బాలుర వసతి గృహాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. వనపర్తి జిల్లా ప్రజలు, పిల్లలు ఉదయం సాయంత్రం పూట ఆహ్లాదకరంగా గడపటానికి రూ . 55 లక్షల వ్యయంతో డా. బి.ఆర్. అంబేద్కర్ (నల్ల చెరువు) చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులను ప్రారంభోత్సవం చేశారు. మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా మైనారిటీ మహిళల స్వయం ఉపాధి కొరకు 200 కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. వనపర్తి నియోజక వర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లకు రూ. 175. యూనియన్ బ్యాంకు వారి ఆధ్వర్యంలో చేపట్టే గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ నిర్మాణానికి రూ. 2 కోట్లు, విద్యార్థులకు వేసవి క్రీడ శిక్షణ శిబిరాలకు క్రీడా సామాగ్రి పంపిణీ కోసం రూ.1 లక్ష రూపాయలు మొత్తం 193 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. రాష్ట్ర అబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా . జి. చిన్న రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, నాగర్ కర్నూల్ శాసన సభ్యులు కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ,రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, డి.సి.సి.బి. అధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి, మైనారిటీ కార్పొరేషన్ అధ్యక్షుడు ఒబెదుల్లా కొత్వాల్, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ , గ్రంథాలయ చైర్మన్ యుగంధర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల అవగాహన సదస్సులో ఎమ్మెల్యే

**టీ మీడియా ఏప్రిల్ 30, మక్తల్:**



చైల్డ్ సెక్సువల్ అబ్యూస్ మెటీరియల్( సి ఎస్ ఏ ఎం ) ఆధ్వర్యంలో బస్ స్టాప్ లో బాల్య వివాహాలపై ఉన్నటువంటి చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బాల్య వివాహాలు చేయడం ద్వారా కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చట్టాలు చెప్తున్నందున ప్రజలు చట్టాలు తెలుసుకొని, బాల్య వివాహాలు చెయ్యొద్దని అన్నారు. ఈ విషయంలో ఎవ్వరూ కూడా సాయం చెయ్యలేదని తెలియజేశారు. చట్టం ప్రకారం వధువు వరులను, వారి తల్లిదండ్రులను సహకరించిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటుంది చట్టం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే

**ఈ మీడియా,ఏప్రిల్ 30, ఆత్మకూర్:**



ఆత్మకూరు మండలం తూంపల్లి గ్రామంలో డా. బి ఆర్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఆవిష్కరించిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి . ఈ సందర్భంగా మాట్లాడుతూ, అంబేద్కర్ సమాజానికి అందించిన సేవలు మరువలేనివనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యనాయకులు జూరాల పరమేష్ నల్గొండ శీను తులసిరాజ్ రామతుల్లా గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వివాహ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లెల ఆదిత్య రెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 30, వనపర్తి బ్యూరో :**

మెంటెపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త నాగన్న మనువని వివాహానికి హాజరైన నేషనల్ హెడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాములు తదితరులు పాల్గొన్నారు.



## పదిలో సత్తా చాటిన మల్లాపూర్ గురుకుల విద్యార్థినిలు

**టీ మీడియా,ఏప్రిల్ 30,ధర్మారం:**

తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలలో మండలం లోని మల్లాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ ఎస్ దేవసేన తెలిపారు. విద్యార్థినులు ఎస్ మధుమిత 600లకు 555మార్కులు, బి వైభవి 600లకు 550 మార్కులు, ఎం నిహారిక 600 లకు 536 మార్కులు, ఈ నిఖిత 600లకు 532 మార్కులు సాధించినట్లు తెలిపారు . విద్యార్థుల ఫలితాల పట్ల ప్రిన్సిపల్ , వైస్ ప్రిన్సిపల్ మాధవి, శ్రీలత,ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.




## కేసీఆర్ ని మించిన ఘనుడు రేవంత్

**- బిజెపి రాష్ట్ర కార్యదర్శి కొల్లు మాధవి**

**టీ మీడియా,ఏప్రిల్ 3,ఖమ్మం:**

మాయమాటలు చెప్పి జనాలను మభ్యపెట్టడంలో మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ ను మించిపోయారని భారతీయ జనతా పార్టీ తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి కొల్లు మాధవి ధ్వజమెత్తారు. ఖమ్మం నగరంలోని హోటల్ మినార్ గ్రాండ్ లో ఆపార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కొటేశ్వర రావుతో కలిసి బుధవారం ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న తీరును ఎండగట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలను కొనుగొలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. పంటలను మద్దతు ధరకె కొనుగోలు చేసెందుకు కేంద్రం సిద్దంగా ఉన్నప్పటికి మిల్లర్లతో కుమ్మక్కై ధాన్యం కొనుగొలులో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో ఉప ముఖ్యమంత్రితో పాటు ఇద్దరు మొత్తం ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ అభివృద్ది మాత్రం కనుచూపు మేర కనిపించడంలేదని ఎద్దేవా చేశారు. ఇక ఇందిరమ్మ ఇల్లు అంటూ ప్రగల్బాలు పలుకుతున్న కాంగ్రెస్ నేతలే తమకు రాలేదంటూ ఆత్మహత్యా యత్నాలకు పాల్పడుతున్న సంఘటనలు సిగ్గుచేటుగా కంపిస్తుందని, గత కొద్ది రొజుల క్రితం మాజీ ఎంపీపీ ఆత్మహత్యా యత్నానికి పాల్పడటమే అందుకు నిదర్శనమన్నారు. ఆడవాళ్లకు తులం బంగారం, పెంచన్లు పెంచుతామని ఇచ్చిన హామీ, రైతు కూలీలూ, ఆడపిల్లలు ఇల ఏ ఒక్కరికీ ఇచ్చిన హామిని అయినా పూర్తి స్థాయిలో నెరవెర్చారా అని ప్రశ్నిచారు. అతి తక్కువ కాలంలో ఇంత వ్యతిరేకత మూటగట్టుకున్న సీఎంగా రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని చురకలు అంటించారు. పార్టీ కార్యక్రమాలకు ఢిల్లికి రాష్ట్ర ప్రజల సొమ్మును దొచి పెట్టడం ఇకనైన ఆపి ప్రజా సమస్యలు, ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టాలని సుచించారు.

### విచ్చల విడిగా మాదక ద్రవ్యాలు

జిల్లా అధక్షులు నెల్లూరి కోటేశ్వర రావు మాట్లాదుతూ జిల్లాలో విచ్చలవిడిగా మాధకద్రవ్యాల వినియోగం కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఉప ముఖ్యమంత్రి నియొజకవర్గంలోని బోనకల్ మండలంలో గంజాయి వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా కొనసాగుతోందని, రాజకీయాలకు తలొగ్గి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నరని ఆరోపించారు. అడప దడపా కిలో, రెండు కిలోల గంజాయిని పట్టుకుంటూ ఎక్సైజ్ శాఖ అధికారులు కాంగ్రెస్ పాలకుల అడుగులకు మడుగులు తొక్కుతున్నారని విమర్శించారు. జిల్లాలో రొజు రొజూకీ అరాచకాలు పెరిగిపొతున్నయని మంత్రుల అండతొనే ఈ కార్యకలాపలు జరుగుతున్నాయని ఆరోపించారు. 15 రోజుల క్రితం కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో వరి కల్లాలను సందర్శిస్తే రైతుల వేధన విస్తుపొయేదిగా ఉందని, ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన కనీస స్పందన లేకుండా పొయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఏడ్పిస్తే ఆ ఉసురు రాష్ట్రానికి తగులుతుందని, ఇకనైనా ఇచ్చిన హామీలపై దృష్టిపెట్టి ప్రజా సంక్షేమానికి పాటుపడాలని సూచించారు.

# ఐస్ క్రీములు అమ్ముతున్న మాజీ ఎంపీ

## పౌరసత్వం కోసం ఎదురుచూపులు

**టి మీడియా, ఏప్రిల్ 30, ఢిల్లీ బ్యూరో :**






పాకిస్థాన్ మాజీ ఎంపీ ప్రస్తుతం భారత్‌లో ఐస్‌క్రీములు అమ్ముకుంటున్నారు. పాక్ మాజీ ప్రధాని బెనజీర్? భుట్టో ప్రభుత్వ హయాంలో ఎంపీగా ఉన్న దివాయా రామ్?, హరియాణాలోని ఫతేబాద్?లో ఐస్?క్రీమ్? వ్యాపారం చేసుకుంటున్నారు. 25ఏళ్ల క్రితం భారత్?కు వచ్చిన ఆయన ఇక్కడే స్థిరపడిపోయారు. తాజాగా భారత్?–పాకిస్థాన్? మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో వీసాలు రద్దు చేయగా ఈయన వ్యవహారం ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. అసలు ఆయన భారత్?కు ఎందుకు వచ్చారు? ఐస్?క్రీములు ఎందుకు అమ్ముకుంటున్నారు? ఇప్పుడు తెలుసుకుందాం.

పాకిస్థాన్?కు చెందిన దివాయా రామ్? 1989లో మైనార్టీల రిజర్వ్? స్థానంలో ఎంపీగా ఎన్నికయ్యారు. అయితే, పార్లమెంట్? సభ్యులుగా ఉన్నా ఆయన కుటుంబంపై దాడులు మాత్రం ఆగలేదు. ఒకసారి దివాయా రామ్? కూతురిని కిడ్నాప్? చేసినా, ఆయన ఏం చేయలేకపోయారు. దీంతో ఆవేదన వ్యక్తం చేసిన ఆయన, ఎంపీ పదవికి రాజీనామా చేసి కుటుంబంతో సహా భారత్?కు వచ్చేశారు. భార్య రాజో రాణి, 8మంది కుమారులు, ఇద్దరు కూతుళ్లు సహా 13 మంది వచ్చారు. ఆ తర్వాత ఒక కుమార్తె జన్మించగా, ప్రస్తుతం వీరి కుటుంబ సభ్యుల సంఖ్య 30కి చేరింది. తొలుత నెల రోజుల టూరిస్ట్? వీసాతో వచ్చిన ఆయన, తర్వాత ప్రతి ఏడాది రెన్యూవల్ చేసుకుంటూ వస్తున్నారు. అనంతరం ఐదేళ్లకు ఆయన వీసాను 2018 వరకు పొడిగించారు.

### ఐస్? క్రీమ్ అమ్ముతున్న రామ్?

భారత్?కు వచ్చిన కొత్తలో రోహ్?తక్?లోని మదీనా గ్రామంలో నివసించేవాళ్లం. ఆ తర్వాత 2008లో ఫతేబాద్?లోని రతన్?గఢ్?కు మకాం మార్చాం. ఇక్కడే నా ముగ్గురు కుమార్తెలు, 8 మంది కుమారుల వివాహం చేశాను. ప్రస్తుతం నా కుటుంబం రతన్?గఢ్?లో ఐస్?క్రీమ్ వ్యాపారం చేస్తుంది. మా తాత పేరిట ఇప్పటికీ పాకిస్థాన్?లోని బఖార్? జిల్లాలో 25 ఎకరాల భూమి ఉంది. ఇక్కడే నా కుటుంబ సభ్యులకు ఆధార్ కార్డు, గుర్తింపు పత్రాలు వచ్చాయి."

(దివాయా రామ్?, మాజీ ఎంపీ పాకిస్థాన్?)

2018 వరకు వీసాతో ఉన్న దివాయా రామ్? కుటుంబం శరణార్థిగా భారత్?లోనే ఉంటున్నారు. అనంతరం 2018లో వీసా గడువు పెంపునకు దరఖాస్తు చేసుకున్నారు. ఆ తర్వాత తన వీసా గడువు పెంచడానికి స్థానిక నేతలతో పాటు అందరి చూట్టూ తిరిగారు. %జూలూ% చట్టం ద్వారా భారత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకుని ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం వీరి దరఖాస్తులు పరిశీలనలో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.

### బీజేపీ నేతలను కలిసి రామ్

ఈ నేపథ్యంలోనే పౌరసత్వం కోసం దివాయా రామ్? బీజేపీ అధ్యక్షుడు మోహన్?లాల్? బరోలిని కలిశారు. తన కుటుంబం పాకిస్థాన్? తిరిగి వెళ్లేందుకు సిద్ధంగా లేదని పౌరసత్వం ఇప్పించేందుకు సాయం చేయాలని కోరారు. అక్కడికి వెళ్తే తన కుటుంబాన్ని అక్కడి ముస్లింలు వేధిస్తారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పౌరసత్వం కోసం ఇంతకుముందు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, దిల్లీ మాజీ ముఖ్యమంత్రి కుమారుడు సందీప్ దీక్షిత్? సహా అనేక మందిని కలిసి కోరినట్లు తెలిపారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్?పేయీ, మాజీ హోం మంత్రి ఎల్?కే అద్వాణీకి సైతం లేఖ రాసినట్లు చెప్పారు. పాకిస్థాన్?లో వేధింపులు తాళలేక దివాయా రామ్? బంధువు రామ్ ప్రకాశ్? కుటుంబం కూడా 2006లో భారత్?కు వచ్చి స్థిరపడింది. ఫతేబాద్?లోని సర్దావాలాకు వచ్చి స్థిరపడి, ఇక్కడే వివాహం చేసుకున్నాడు. అనంతరం అతడి కుటుంబంలోని ఆరుగురికి భారత పౌరసత్వం దక్కగా, ఇంకా కొందరివి ప్రాసెస్?లో ఉన్నాయి. కాగా, జమ్ము కశ్మీర్? ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్? వీసాలను రద్దు చేసింది భారత ప్రభుత్వం. ఈ నేపథ్యంలోనే భారత్ విధించిన ఆంక్షల కారణంగా ఇప్పటి వరకు 786 మంది పాకిస్థానీయులు అటారీ–వాఘా సరిహద్దు దాటి పాకిస్థాన్?కు తిరిగి వెళ్లిపోయారు. అదే సమయంలో అక్కడ నుంచి 1,367మంది పౌరులు భారత్? తిరిగి వచ్చినట్లు అధికారులు తెలిపారు.

# మారని కార్మికుల బతుకులు

## సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి
## పెన్షన్ సౌకర్యం కల్పించాలి

**టీ మీడియా ప్రత్యేక కథనం**

**టీ మీడియా, ఏప్రిల్ 30, వనపర్తి బ్యూరో :**

తాజ్ మహల్ కట్టించిన వారిది కాదు చరిత్ర అంటే దాని నిర్మాణానికి రాళ్లు ఎత్తిన కూలీలది చరిత్ర. ప్రపంచంలోని అతిపెద్ద దేశాలలో భరతదేశం రెండవది. మనదేశంలో పరిశ్రమల రంగం తర్వాత అత్యధికంగా కార్మికులను కలిగిన రంగం నిర్మాణ రంగం. నిర్మాణ పనిలో 46 రంగాలకు సంబంధించిన కార్మికులు పనిచేస్తారు. ఒక ఇంటి నిర్మాణానికి పూను కోవాలంటే(కూలీ) శ్రమ జీవితో ప్రారంభమై తాపీ మేస్త్రి, ఎలక్ట్రిషియన్, పెయింటర్, వడ్రంగి ప్లంబర్, కార్పెంటర్, రాళ్లు కొట్టే కూలీలు, ట్రాక్టర్ అండ్ మోటార్ డ్రైవర్స్, మిషనరీ ఆపరేటర్స్ ఇలా మిగతా రకాల కార్మికులతో భవన నిర్మాణరంగం కొన సాగుతోంది. ఈ దేశానికి తలమానికమైన తాజ్ మహల్ కుతుబ్ మినార్, చార్మినార్ లతోపాటు నది ప్రాజెక్టులు బాక్రానంగల్, శ్రీశైలం, నాగార్జున సాగర్ మన జిల్లాలోని జూరాల ప్రాజెక్టు లాంటివి కాక అనేక సుందర కట్టడాలు నిర్మించిన చరిత్ర భవన నిర్మాణ కార్మికుంది. కానీ భవన నిర్మాణ కార్మికుల స్థితిగతులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. ఎన్ని ప్రభుత్వాలు మారిన మే డే సందర్భంగా నాయకులు ఎన్ని ఉపన్యాసాలు ఇచ్చిన మారడం లేదు. మన దేశంలో 1996లో కేంద్ర ప్రభుత్వం బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ చట్టాన్ని తీసుకొచ్చింది. అది మన రాష్ట్రంలో 2007 భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డుగా ఏర్పాటయ్యింది. 2009 సం నుండి కార్మికులచేత సభ్యత్వం ప్రారంభమైంది. మన ఉమ్మడి జిల్లాలో ఎక్కువ మంది భవన నిర్మాణ రంగంపై ఆధారపడి జీవిస్తున్నందున మన వనపర్తి జిల్లాలో 48,000 మంది కార్మికులు మాత్రమే సభ్యత్వం కలిగి ఉన్నారు. ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు అవగాహన కల్పించి కల్పించాలి.

**-అడ్డాల దగ్గర సౌకర్యాలు కల్పించాలి**

భవన నిర్మాణ కార్మికులకు పట్టణాల్లో నగరాల్లో, అడ్డాల దగ్గర ఎలాంటి సౌకర్యాలు లేవు. టాయిలెట్స్, షెడ్లు మంచినీటి సదుపాయం లేక అనారోగ్యానికి గుర వుతున్నారు. వేసవి కాలం వర్షాకాలంలో నరకయాతన పడుతున్నారు. సంక్షేమ బోర్డు పథకాల దరఖాస్తులకు సులభతర పద్ధతుల అవకాశం ఉండాల్సి ఉండగా ప్రస్తుతం కఠినంగా ఉన్నందున దీన్ని మార్చాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే దారకాస్తుదారుల క్లెయిమ్లకు ఇచ్చే అమౌంట్స్ను పెంచాలి. 60 ఏళ్లు నిండిన ప్రతీ భవన నిర్మాణ కార్మికుడికి కనీస పెన్షన్ సౌకర్యం కల్పించాలని కార్మికుల కోరుతున్నారు.



**-కావలసిన అర్హతలు**

భవన నిర్మాణ కార్మికుడై / కార్మికురాలై వుండవలెను.

18 సం.ముల నుండి 60 సం.ముల లోపు వయస్సు కలిగిన వారు మాత్రమే అర్హులు. నమోదు చేయగోరు దినమునకు ముందు గల 12 నెలలలో 90 రోజులకు తక్కువ కాకుండా భవన ఇతర నిర్మాణ రంగములలో పనిచేసి వుండవలెను.

**-నమోదు చేయు విధానము :**




లబ్దిదారులు నిర్ణీత ఫారం నందు దరఖాస్తు చేసుకొనవలెను. సంక్షేమ పథకాల ద్వారా చేకూరు లబ్దిని పొందుటకై తమ పై ఆధారపడివున్న కుటుంబ సభ్యుల వింవరములు, నామిని పేర్లను నిర్మాణ పేర్లను దరఖాస్తు ఫారం నుందు తప్పనిసరిగా పొందు పరచవలెను. దరఖాస్తుతో పాటుగా నిర్మాణ రంగములో పని చేయుచున్నట్లు ధృవీకరణ పత్రము జతచేయవలెను. కార్మికుల లేదా నిర్మాణ రంగ కార్మిక సంఘముల అభ్యర్ధన మేరకు, వ్యక్తిగతంగా ధృవీకరించు కొనిన తరువాత కార్మిక శాఖలో సహాయ కార్మిక అధికారి స్థాయికి తక్కువకాని అధికారి ధృవీకరించవచ్చును. ఈ చట్ట పరిధిలో నమోదు చేయబడిన నిర్మాణ సంస్థ లేదా యాజమాని ధృవీకరణ పత్రమును జారీ చేయవచ్చును. నిర్మాణ రంగములో గల ప్రభుత్వ సంస్థలు కూడా ధృవీకరించవచ్చును. ఈ క్రింది పత్రములు దరఖాస్తు ఫారంకు జతపరచవలెను పాస్ పోర్టుసైజ్ ఫోటోలు (రెండు) దరఖాస్తుపై (ఒకటి) అంటించవలెను. ఫోటో (రెండవ) వెనుక భాగమున కార్మికుని పేరు వ్రాసి కవరులో పెట్టి దరఖాస్తుకు జత చేయవలెను. ధృవీకరణ పత్రం జారీ చేయువారు రెండు ఫోటోలపై ధృవీకరించవలెను. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జతపరచవలెను. వయస్సు ధృవీకరణకై విద్యాసంస్థలు జారీ చేసిన సర్టిఫికెట్లు లేదా డాక్టరు సర్టిఫికెటు జత చేయవలెను. మీ సేవలో దరఖాస్తు చేసిన తర్వాత నమోదు రుసుము చెల్లించిన చలాన్ ప్రతిని దరఖాస్తు ఫారంకు జతపరచవలెను. సహాయ కార్మిక అధికారులందరు వారి భౌగోళిక పరిధిలో నమోదు చేయు అధికారులుగా నియమింపబడినారు. అట్లు నమోదు పొందిన కార్మికుల జాబితాను ప్రతి యజమాని విడిగా ఫారం నందు పొందు పరచవలెను. ఏదేని కారణముల చేత నమోదు చేసుకొనుటకు తిరస్కరించబడిన కార్మకుడు పై అధికారికి అప్పీలు చేసుకొనుటకు వీలు కల్పించబడినది. కనుక లబ్ధిదారులు ప్రతి 5 సంవత్సరులుగా గాను రూ? 60/- చెల్లించి తప్పనిసరిగా నవీకరించుకొనవలెను. నమోదు రుసుము, రెన్యువల్ రుసుమును చెల్లించిన చలాన్ ప్రతి (తమ కాపీని) జాగ్రత్తగా భద్రపరుచుకొనవలెను.

**-చేకూరు లబ్ది**

వివాహ కానుక మహిళా కార్మికురాలి వివాహం / కార్మికుల ఇద్దరు కుమార్తెల వివాహ సందర్భంగా ఒక్కొక్కరికి రూ? 30,000/- కానుకగా ఇవ్వబడును.

ప్రసూతి సహాయము : మహిళా కార్మికులకు, కార్మికుని భార్యకు, కార్మికుని ఇద్దరు కుమార్తెలకు ఒక్కొక్కరికి రూ? 30,000/- (రెండు కాన్పుల కొరకు) ఇవ్వబడును. ప్రమాదవశాత్తు మరణిస్తే : ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుని కుటుంబ సభ్యులకు రూ 6,00,000/- ఆర్థిక సహాయం శాశ్వత అంగవైకల్య సహాయము :ప్రమాదవశాత్తు పూర్తి శాశ్వత అంగవైకల్యం కలిగిన వారికి రూ. 5,00,000/- ఆర్థిక సహాయం.

ప్రమాదవశాత్తు పాక్షిక శాశ్వత అంగవైకల్యము కలిగిద వారికి రూ? 4,00,000/- ల వరకు ఆర్థిక సహాయం అందచేయబడును.

సహజ మరణం : సహజ మరణము పొందిన కార్మికుని కుటుంబ సభ్యులకు రూ౹౹130,000/- ఆర్థిక సహాయం ఇవ్వబడును.

పెండింగ్లో ఉన్న క్లయిమాక్స్ కు నిధులు ఇవ్వాలి

చిన్న చిన్న పొరపాట్లు సరి చేస్తే అధికారం డిసిఎల్ఎ కి ఇవ్వాలి. 2. రాష్ట్ర ప్రభుత్వం వాడుకున్న వెయ్యి కోట్లు జమ చేయాలి. మూడు కేంద్ర కార్మిక సంఘాల ప్రతిపాదనలను సలహా బోర్డు నియమించాలి. 4. కొత్త జిల్లాలకు డిసిఎల్, ఏసివిల్,ఇతర సిబ్బందిని నియమించాలి. 5. యాభై ఐదు సంవత్సరాలు నిండిన కార్మికులకు ఐదు వేల రూపాయలు పెన్షన్ అందించాలి. 6. ప్రమాదంలో మరణించిన వారికి పది లక్షలు సహజ మరణానికి ఐదు లక్షలు పెళ్లి కానుకకు లక్ష రూపాయలు పెంచాలి. 7. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో 2019, 2020 లో పెండింగ్లో ఉన్న కార్డులు, బెనిఫిట్స్ డబ్బులు వెంటనే ప్రభుత్వం ఇవ్వాలి అని కార్మికులు కోరుతున్నారు .